కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు తప్పు

కేంద్ర మంత్రి బండి సంజయ్

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తప్పుగా ఉన్నాయని, ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ అట్లాంటి భాష వాడకం సరికాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హితువు పలికారు. సీఎం హోదాలో హుందాగా వ్యవహరించాలని ఇక నుంచి అలాంటి భాష వాడొద్దని, తెలంగాణ ప్రజలు సీఎం వ్యాఖ్యలపై చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం కంటే పెద్ద శని తెలంగాణలో లేదని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన కుటుంబమని, ప్రజలు గమనించే కేసీఆర్ ను ఫాంహౌజ్ కే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. స్వరాష్ట్ర ఏర్పడిన తర్వాత ఆయన కుటుంబం తప్ప ఇంకొకరు బాగు పడలేదని మండిపడ్డారు. కృష్ణ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందంటే ముమ్మాటికీ దోషి కేసీఆరే అవుతాడు. 575 టీఎంసీలకు గాను 299 టీఎంసీలు చాలు అని అంగీకరించిన వ్యక్తి , అపెక్స్ కమిటీ సమావేశంలో ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ విషయం చెప్పినట్లు గుర్తు చేశారు. దీనిపై అవసరమైతే నాటి ఒప్పందాలను బయటపెట్టేందుకు సిద్ధమని, గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఒక్కో పంచాయతీకి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, పంచాయతీలకు సీఎం బిచ్చమేస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో పంచాయతీకి సగటున రూ.కోటి ఇవ్వాలని కేంద్రం నుండి రూ.3 వేల 5 కోట్లు పంచాయతీలకు రాబోతున్నారని ముఖ్యమంత్రే ఈ విషయాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు పన్నులు కట్టే ఆదాయంతో ఆరు గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా నిరాశ, ఆందోళనలో ఉన్నారని, వారంతా తిరగబడే రోజులు వచ్చాయన్నారు. కేబినెట్ లో ఇద్దరు, ముగ్గురు మంత్రులు చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని వేల కోట్ల అక్రమాలు సంపాదిస్తున్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ ద్వారా మంత్రుల అక్రమాలపై రిపోర్టులు తెప్పించుకుంటున్నామని మంత్రుల భాగోతమంతా త్వరలోనే బయటపెడతామన్నారు. సమయం చూసి కాంగ్రెస్ కరప్షన్, అక్రమాలపై బీజేపీ పోరాటం చేయబోతోందన్నారు.

కాళేశ్వరం స్కామ్‌బయట పెట్టడం లేదు..

కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల స్కాం జరిగితే రూ. 9 వేల కోట్ల అక్రమాలపైనే విచారణకు పరిమితం ఎందుకు చేశారని, ఎవరిని కాపాడేందుకు రూ.లక్ష కోట్ల అక్రమాలపై విచారణ జరపడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ లోనే ఉన్నానని దానం నాగేందర్ చెప్పినా స్పీకర్ ఎందుకు స్పందించడం లేదు. సుమోటోగా తీసుకుని దానంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు టీవీ సీరియల్‌ను తలపిస్తోంది. ప్రభాకర్ రావు ఎంతో మంది జీవితాలను నాశనం చేశారని, ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్ కుటుంబం ప్రమేయం ఉందన్నారు. నక్సలైట్ల జాబితాలో మా పేర్లు చేర్చిన మూర్ఖుడు కేసీఆర్, 6 వేల మందికి పైగా ఫోన్లను ట్యాప్ చేసిన చరిత్ర ఆయనకే దక్కుతుందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఫోన్ ట్యాపింగ్ బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలవగానే కాంగ్రెస్ ఎగిరెగిరి పడుతోందని, పార్టీ గుర్తుతో ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ కు ఒక్క సీటు కూడా రాదని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. కేసీఆర్ సర్కార్ బాటలోనే రేవంత్ పాలన కొనసాగుతోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్ తో కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తుంది. భాగ్యనగరాన్ని మజ్లిస్ కు ధారాదత్తం చేయడానికి కాంగ్రెస్ ప్లాన్ చేసిందని, మజ్లిస్ ముక్త్ భాగ్యనగర్ బీజేపీ లక్ష్యమని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్ ను ఓడించి తీరుతామని సవాల్‌విసిరారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల కోసం తాము ఎదురు చూస్తున్నామని, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ కార్యకర్తలు కసితో ఉన్నారు. మోడీ పాలనలో భారత్ లో మైనార్టీలపై దాడులు జరగడం లేదనే విషయాన్ని ప్రపంచమంతా గమనిస్తోంది. ఆయన పాలన మతాలకు అతీతంగా సాగుతోందన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారని ప్రస్తుతం ఆయన స్వేచ్ఛా జీవిగా ఉన్నాడని అన్నారు.

మాజీ ప్రధాని
వాజపాయ్ 101 వ జయంతి

విశ్వంభర, బాలాపూర్ : భారతీయ జనతా పార్టీ కురుమగూడ డివిజన్ అధ్యక్షులు దుద్యాల యుగేంద్రనాథ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపాయ్ 101 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. . మాజీ ముఖ్యఅతిథిగా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ సహదేవ యాదవ్ లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం సహదేవ్ యాదవ్ మున్సిపల్ కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ , భాగ్యనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ,దశరథ లక్ష్మి,భాగ్యనగర్ జిల్లా సెక్రెటరీ ఉగాది మహేష్ , భాగ్యనగర్ జిల్లా ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ తంగళ్ళ సుధీర్ ,సెన్సార్ బోర్డ్ మెంబర్ రిట నాగరాజు, అసెంబ్లీ కన్వీనర్ మోహన్ కృష్ణ,గౌతమ్, ప్రవీణ్ ,నాగరాజు, వరుణ్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివి

- బొక్క నర్సింహారెడ్డి

విశ్వంభర, బాలాపూర్ : మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్పేయి దేశానికి చేసిన సేవలు మరవలేనివని రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అన్నారు. వాజ్పేయి శత జయంతిని పురస్కరించుకొని మీర్ పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యం లో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నరసింహ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని సేవలను స్మరించుకుని వారి హయాంలో దేశానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ సడక్ యోజన .ఆపరేషన్ బ్లాక్ బోర్డ్. స్వచ్ఛ జెల్ .పనికి ఆహార పథకం .టెలిఫోన్ విప్లవం .స్వర్ణ చతుర్భుజి హైవే ప్రోగ్రాం. ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ కనెక్షన్. ప్రోక్రాన్ బ్లాస్ట్ ..తదితర గ్రామాలలో చాలా పథకాలు తీసుకొచ్చి భారతదేశ నిరుపేద నిర్మూలనకు ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చాడని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ , విశ్వవిందు పరిషత్ కార్యదర్శి కల్లెం రాజేందర్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు కోదూరు సోమేశ్వర్ , మాజీ కార్పొరేటర్లు ఏ భీమరాజు , కీసర హరినాథ్ రెడ్డి , జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, గాజుల మధు, యాదగిరి , నాగరాజు మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

మియాపూర్ కల్వరి టెంపుల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశ్వంభర, మియాపూర్ : క్రీస్తు జన్మ దిన సందర్భంగా మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలనుండి యేసు క్రీస్తు ఆరాధన కోసం టెంపుల్ వచ్చిన విశ్వాసుల కి నిర్వాహకులు సకల సౌకర్యాలు కల్పించారు. దైవజనులు బ్రదర్ సతీష్ కుమార్ దేవుని వాక్య ప్రసంగాల ముగ్దులు అయి వారి నేతృత్వంలో జరిగే కార్యక్రమాలకు హైదరాబాదు నగర ప్రజలు భారీగా రావడంతో కల్వరి టెంపుల్ లో జనాలు విపరీతంగా పెరిగిన, నిర్వాహకులు ప్రార్థన కార్యక్రమం లకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించారు. కల్వరి టెంపుల్ లో ఏసుక్రీస్తు ప్రార్థనల కోసం టెంపుల్ వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చేశారు.వివిధ జిల్లాల నుండి విశ్వాసులు ప్రార్థనలు చేసి తిరిగి వారి స్వస్థలాలకు సంతోషంగా చేరుకున్నారు. బందోబస్తు కోసం రంగారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం కల్వరి టెంపుల్ చుట్టుముట్టు కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

చేనేత కార్మికులంతా సంఘటితం కావాలి

రాపోలు వీరమోహన్

విశ్వంభర, చండూర్ : చేనేత సమస్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పర్యటన చేపట్టిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ గురువారం నాడు చండూరు మున్సిపాలిటీలో పర్యటించి, చేనేత కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా ఆయన చేనేత కార్మికుల సమస్యలపై తమ గళాన్ని వినిపిస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, చేనేత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారు. వారు చండూరుకు విచ్చేసిన సందర్భంగా.. చండూరు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఆ దిశగా స్థానిక ఎమ్మెల్యేలు 29 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించుకోవడానికి చేనేత కార్మికులందరూ సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. చందూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి సమావేశంలో... చెరుకు మల్లయ్య, చెరుకు విజయ్, జెల్ల రఘు, చండూరు పట్టణ పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు పులిపాటి ప్రసన్న , ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఏలె మహేష్,జూలూరు వెంకటేశం ,బొల్ల జనార్ధన్, వర్కాల విజయ్, కర్నాటి శ్రీను,గుర్రం రాము,రుద్ర శేఖర్, పద్మ పవన్, చెరుపెల్లి నరేష్, గంజి వెంకటేశం, రాపోలు సత్తయ్య, గుర్రం విష్ణుమూర్తి,చెరిపెల్లి సుదర్శన్, గంజి బావనా రుషి, కర్నాటి రవి, చెరిపెల్లి రాఘవేంద్ర, గంజి బిక్షం, చెరిపెల్లి మల్లేష్, చెరిపెల్లి రాజు, గజం రాజు, చిలుకూరి సతీష్, దుడుకు సత్యనారాయణ, పున్న వేణు, రావిరాల బిక్షం, తిరందాసు బిక్షమయ్య రుద్ర మార్కండేయ, పున్న ఆరుణోదయ, కోడి శివ ఇంకా చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భారత్ ప్రగతి సాధించడంలో
అటల్ బిహారీ వాజ్పేయి ది చెరగని ముద్ర

విశ్వంభర, సరూర్ నగర్ : భారత్ ప్రగతి పదం సాధించడంలో మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి ది చెరగని ముద్ర వేశారని వాకర్స్ క్లబ్ జిల్లా (301)ఎలక్ట్ గవర్నర్. బి. గంగా ధర్ రెడ్డి లు అన్నారు. చిత్ర లే ఔట్ కాలనీ పార్క్ నందు వాకర్స్ క్లబ్ , యస్. ఆర్. ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అటల్ బీహారీ వాజపేయి 101 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టు బడి ప్రధానిగా దేశ స్థితిగతులలో మార్పు తెచ్చి, ఆర్థిక, సాంకేతిక రక్షణ పరంగా భారత్ ప్రగతి సాధించడంలో చెరగని ముద్ర వేసిన మహా నేత అటల్ బీహారీ వాజపేయి అని పేర్కొన్నారు. అనేక అడ్డంకులు, సవాళ్లు ఎదురైనా రాజకీయ ప్రయాణాని ధైర్యంగా ఎదుర్కొంటూ దేశ చరిత్రలో తొలి కాంగ్రెస్యేతార ప్రధాన మంత్రి గా నిలిచిన అసాధారణ నాయకుడు వాజ్ పాయ్ అని అన్నారు.. ఈ కార్యక్రమంలో చిత్ర లే అవుట్ కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేష్, చెరుకూరి గ్రూప్ మేనేజర్ బ్రాహ్మజీ రావు, చిత్ర లే ఔట్ వాకర్స్ క్లబ్ సభ్యులు, కాలనీ కాలనీ వాసులు మహిళా మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అచ్యుత రామయ్యకు
100వ పుట్టినరోజు శుభాకాంక్షలు

విశ్వంభర, హైదరాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం మాజీ నాయకుడు, సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర ఆడిట్ కమిటీ మాజీ సభ్యుడు కామ్రేడ్ అన్నె అచ్యుతరామయ్య 100వ పుట్టినరోజు వేడుకలు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది. వేడుకలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి. జ్యోతి అధ్యక్షత వహించగా, అచ్యుతరామయ్య మనవడు విశ్వనాథ్ సాయి నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బొకే అందజేసి మాట్లాడుతూ——అచ్యుతరామయ్య తన జీవితంలోని అధిక భాగాన్ని ప్రజాసేవకు, ముఖ్యంగా రైతు సమస్యల పరిష్కారానికి అంకితం చేశారని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతుసంఘం నాయకుడిగా, ఆడిట్ కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర విభజన అనంతరం కూడా తెలంగాణ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడిగా అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. సిద్ధాంతంపై విశ్వాసం, ఆచరణ నేటి తరానికి ఆదర్శమని, 100 ఏళ్ల వయసులోనూ పార్టీ అభివృద్ధికి చూపుతున్న తపన స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు పాల్గొని అచ్యుతరామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులుగా పెద్ద కుమార్తె వసజ, అల్లుడు చంద్రశేఖర్, రెండో కుమార్తె పుట్టగుండ శారద, మూడో కుమార్తె ఉమ, అల్లుడు హరి, మనవరాలు సౌమ్యతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఘనంగా కమలా డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవం

విశ్వంభర, బాగ్ లింగంపల్లి : కమలా డ్యాన్స్ అకాడమీ 7వ వార్షికోత్సవం గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకునేలా సాగింది. ఈ సందర్భంగా పలువురు కళాకారులను ఘనంగా సత్కరించారు. కమలా డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు డి. సురేఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. పురుషోత్తమాచారి, ముఖ్య సలహాదారులు కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ హరీష్ చంద్ర రాయల, ఎ. సురేందర్ రెడ్డి, డాక్టర్ డి. వెంకయ్య, చెన్నం శెట్టి హరనాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కొండారెడ్డి పల్లి సర్పంచ్, వార్డు సభ్యులు

విశ్వంభర, హైదరాబాద్ : జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన స్వగ్రామమైన కొండారెడ్డి పల్లి సర్పంచ్ మల్లెపాకుల వెంకటయ్యతో పాటు వార్డు సభ్యులు, గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు అయిన కొండారెడ్డిపల్లిలో సర్పంచ్‌గా మల్లెపాకుల వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ సమిష్టిగా పని చేయాలని సూచించారు.కాగా, ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో మల్లెపాకుల వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాజీ మావోయిస్టు కావడం గమనార్హం. 1994లో కొండారెడ్డిపల్లిలో మావోయిస్టులు సమావేశం నిర్వహించి పాటలు పాడుతున్న తరుణంలో ఆకర్షితుడై వారి పార్టీలో చేరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని కల్వకుర్తి, గంగన్న, పాన్‌గల్‌దళంలో 2000 వరకు చురుగ్గా పనిచేశారు. 2001లో వెంకటయ్య కల్వకుర్తి పోలీసుల సమక్షంలో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు.2003లో కల్వకుర్తి పోలీసుస్టేషన్‌లోనే హోంగార్డుగా ఎంపికై తాజాగా నిర్వహించిన ఎన్నికల వరకు పనిచేశారు. కొండారెడ్డిపల్లి సర్పంచ్ స్థానం ఎస్సీకి రిజర్వ్ కావడంతో ఆయన హోం గార్డు ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచిగా నామినేషన్ వేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబానికి వెంకటయ్య సన్నిహితుడు.. ఈ మేరకు సీఎం చొరవతో గ్రామస్తులు వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



అటల్ బీహార్ వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా ఎల్బీనగర్లో ఏర్పాటుచేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మీర్‌పేట్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్. ఈ సందర్భంగా విగ్రహాన్ని పూలమాలతో సత్కరించారు.

(విశ్వంభర, ఎల్బీనగర్)

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశ్వంభర, ఎల్బీనగర్ : మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ నందు వున్న బాపిస్టు చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిదులుగా ఎల్. బి.నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని,ఆ యేసు క్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలని,ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. మహిళలకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరుపున క్రిస్మస్ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, మల్లీశ్వరి రెడ్డి,డివిజన్ మహిళ అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,టంగుటూరి నాగ రాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.